అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పుట్టపర్తి సర్కిల్‌లో వంద అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఉత్సవంలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారన్నారు. జాతీయ జెండాను చూస్తే గుండె ఉప్పొంగుతోందన్నారు. మన భవిష్యత్తు, ఔన్నత్యం జెండాలో కనిపిస్తోందన్నారు. ఎంతో మంది మహనీయులు బలిదానాలకు సిద్ధపడి స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. దాని ద్వారానే మనం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు. మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యత భావి తరాలపై ఉందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ప్రభుత్వం గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. అనంతరం అధికారులకు ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షురాలు మద్దూరి దేవి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు కళావతి, అగస్త్యేశ్వరస్వామి ఆలయ చైర్మన్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

■ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

■ ప్రొద్దుటూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ శేఖర్ యాదవ్ జెండా ఆవిష్కరించారు.

■ మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ నజీర్ అహ్మద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

■ కల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో, గ్రామ సచివాలయం వద్ద వేడుకలలో మాజీ సర్పంచ్ కల్లూరు నాగేంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టెన్త్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు నిరంజన్‌రెడ్డి రూ.10వేలు, రిటైర్డు టీచర్ యల్లారెడ్డి రూ.3వేలు, రిటైర్డు టీచర్ రామలింగారెడ్డి రూ.2,500, సౌజన్య రూ.3వేలు, ఇంగ్లీషు టీచర్ శైలజ రూ.6వేలు అందించారు.

■ ఒకటో వార్డు సచివాలయం వద్ద బొల్లవరం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గోనా ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ పందిటి సోరజమ్మ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

■ మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి 27వ వార్డు సచివాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు కల్చరల్ : గీతాంజలి హైస్కూల్ దేశనాయకుల విద్యార్థుల వేషధారణ



ప్రొద్దుటూరు కల్చరల్ : ఎస్ఆర్ఐటీలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ప్రొద్దుటూరు కల్చరల్ : తాళ్లమాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ పెద్ద కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు గోపీనాథరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు జయలక్షుమ్మ దేశనాయకుల గొప్పతనాన్ని వివరించారు. 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. శ్రీరాముల పేటలోని ప్రెస్‌క్లబ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో మాజీ సుబేధార్ పెద్దపీరయ్య, మాజీ సైనికుడు హుసేన్‌వలి జెండా ఎగురవేశారు. గీతాంజలి హైస్కూల్‌లో దేశనాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ శివరామిరెడ్డి పాల్గొన్నారు. రాయలసీమ వ్యాయామ కళాశాలలో జాతీయ జెండాను ప్రిన్సిపాల్ రవిశంకర్ ఎగుర వేశారు. రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో విశ్రాంత వైమానిక దళాధికారి కొండయ్య, రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, కృష్ణయ్య, రవిచంద్ర పాల్గొన్నారు. సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ బసిరెడ్డి వీరకళ్యాణ్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. పాతమార్కెట్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ వల్ల కలిగే అనర్థాలు అనే అంశంపై పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఇన్నర్ వీల్‌క్లబ్ ప్రెసి డెంట్ సరస్వతీరెడ్డి, సెక్రటరీ ఉషారాణి, సృజన, కళ్యాణి పాల్గొన్నారు.

సమరయోధుల ఆశయ సాధన కోసం శ్రమిద్దాం

ప్రొద్దుటూరు క్రైం : స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణాకుమార్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ఏఎస్పీ సిబ్బందికి సందేశం ఇచ్చారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసుల పాత్ర ప్రశంసనీయమని చెప్పారు. వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజారెడ్డి జాతీయ జెండాను ఎగురేశారు. టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఇబ్రహీం జెండాను ఆవిష్కరించారు. త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ నారాయణయాదవ్ జెండా ఎగురవేశారు. , ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో , రూరల్ పోలీస్ స్టేషన్‌లో జెండాను ఎగురేశారు. సబ్‌జైల్‌లో సూపరింటెండెంట్ సురేష్ జెండాను ఆవిష్కరించారు. జిల్లా ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు జాతీయ పతాకాన్ని ఎగురేశారు.

■ మాజీ సైనికుల సంక్షేమసంఘం ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాలవీరారెడ్డి ఆధ్వర్యంలో అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా గాంధీరోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



రాజుపాలెం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడి



ప్రొద్దుటూరు క్రైం : మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ సైనికులు



ప్రొద్దుటూరు : ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ఎగిరిన మువ్వన్నెల జెండా

రాజుపాళెం : ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఇందిరా రాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజగోపాల్, ఏఓ కార్యాలయం వద్ద ఏఓ శివరామకృష్ణారెడ్డి, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓలు క్రిష్టఫర్, రామస్వామి రెడ్డి, రాజుపాళెం సబ్‌స్టేషన్ వద్ద ట్రాన్స్‌కో ఏఈ వేణుగోపాల్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

■ గాదెగూడూరు సచివాలయం వద్ద సర్పంచ్ పోలా వరలక్ష్మి, ఎంపీపీ సాత్రి సలోమి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పోలా వెంకటరెడ్డి, వాసుదేవాపురంలో సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డి, వెల్లాల బాలయోగి బాలకల గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఓబులేసు జాతీయ జెండాను ఎగరవేశారు. డిప్యూటీ తహసీల్దార్ వెంకటసాయినాథ రెడ్డి, ఏఎస్ఐ సుబ్బారెడ్డి, ఈఓపీఆర్డీ షాకీర్ ఆలీఖాన్, ఇన్‌చార్జి ఆర్ఐ అశోక్, ఈ.శివ, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

■ మండల కాంప్లెక్సు కార్యాలయంలో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి విగ్రహం నిర్మాణ దాత నాగభూషణం పూలమాలలు వేశారు.

ఉన్నత శిఖరాలకు చేరాలి

రాజుపాళెం : విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని హెచ్ఎం వేలంగ్‌కుమార్ అన్నారు. రాజుపాళెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతేడాది పది పరీక్షల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు న్యాయవాది వై.నీల కంఠారెడ్డి రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలను మంగళవారం అందించారు. అలాగే ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.ఇంద్రసేనారెడ్డి రూ.3 వేల బహుమతులను పంపిణీ చేశారు.



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ట్రాఫిక్ ఏఎస్ఐ సుబ్బన్న



ప్రొద్దుటూరు క్రైం : డీఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ ప్రేరణాకుమార్

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఖాజీపేట: నృత్యం చేస్తున్న విద్యార్థులు



చాపాడు: జాతీయ గీతం ఆలపిస్తున్న విద్యార్థులు



మైదుకూరు మున్సిపల్ కార్యాలయంలో..



దువ్వూరు: జెండాకు గౌరవ వందనం చేస్తున్న దృశ్యం

చాపాడు : మండల వ్యాప్తంగా మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో ఎంపీపీ లక్షుమయ్య, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు సుభానీ, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ రవిశంకర్, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ మైనుద్దీన్, చాపాడులో గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ మహబూబ్ బీ జాతీయ జెండాను ఎగుర వేశారు.

లక్ష్మీపేటలో నీటి ప్లాంట్ అందజేత..

మండలంలోని లక్ష్మీపేట గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1991–92 బ్యాచ్ పదో తరగతి విద్యార్థి ఎస్ఆర్ఐ ద్వార్శల కొండారెడ్డి ఆర్థిక సాయంతో మంచి నీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొండారెడ్డి తండ్రిని ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇదే క్రమంలో ఈ ఏడాది పదో తరతి ఫలితాల్లో 528 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి ఈశ్వరకు సోషల్ ఉపాధ్యాయురాలు విజయ రూ.2వేలు నగదు బహుమతి అందించారు.

ఖాజీపేటలో..

ఖాజీపేట : మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహానికి నూతనంగా ప్రహరీగోడతోపాటు పైకి ఎక్కేందుకు తాపలను నూతంగా నిర్మించారు. ఈ శిలాఫకాన్ని ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అగ్రహారంలో 90వేల నీటి నిల్వ సామర్థ్యంతో 47.08లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన నీటి ట్యాంక్‌ను ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ అబూబకర్ సిద్దిక్, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు కరీముల్లా, సర్పంచ్ రాణెమ్మ, వైస్ ఎంపీపీ భాస్కర్‌రెడ్డిలు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆర్యవైశ్య మాజీ అధ్యక్షుడు మాకం రామకృష్ణ, సభ్యులు నివాళి అర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నరసింహ డయాగ్నస్టిక్ వద్ద 55 మంది రక్తదానం చేశారు. రక్తదానం నిర్వహించిన వారికి మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి పండ్లు, జ్యూస్ అందించారు.



బ్రహ్మంగారిమఠంలో మండల పరిషత్ కార్యాలయంలో..



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

దువ్వూరు : మండల వ్యాప్తంగా మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు కానాల జయచంద్రారెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎంపీడీఓ జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు రమాకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

మైదుకూరు : మైదుకూరులో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జి న్యాయమూర్తి హారిక, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రంగస్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అనురాధ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ థామస్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

బ్రహ్మంగారిమఠం : మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ జాన్సన్‌లు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

చాపాడు : మండలంలోని చాపాడు, లక్ష్మీపేట గ్రామాల్లోని గ్రామ సచివాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం నా దేశం – నా మట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు లక్షుమయ్య ముఖ్య అతిథిగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించడంతోపాటు మొక్కలు నాటారు. ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, సర్పంచ్ మహబూబ్ బీ, ఉపాధి హామీ పథకం ఏపీఓ పద్మారాణి, ఈసీ ప్రియాంక, ధనుంజయ, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు



మైదుకూరు: ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా ప్రశంసాప్రతం అందుకుంటున్న సీఐ బీవీ చలపతి



ప్రశంసాపత్రం అందుకుంటున్న మైదుకూరు తహసీల్దార్ బి.అనురాధ



మైదుకూరు: ప్రశంసాపత్రాలను అందుకున్న ఉద్యోగులతో డీఎం శ్రీనివాసరావు తదితరులు

ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవం



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, గ్రామస్తులు



విశ్రాంత సైనికుడిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బి.కోడూరు : మండలంలోని పెద్దుళ్ళపల్లె వాటర్‌షెడ్ పరిధిలో మంగళవారం ఆజాదీ కా అమృత్ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ కోకటం రాజగోపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డిలు హాజరై జాతీయ జెండాను ఎగురవేసి మొక్కలు నాటారు. నా భూమి – నా దేశం, నేలతల్లికి నమస్కారం – వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. నూతనంగా నిర్మించిన చెరువు కట్ట వెంట జెండాలు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టెక్నికల్ ఆఫీసర్ రాధాకృష్ణారెడ్డి, జేఈ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

విశ్రాంత సైనికుడికి సన్మానం

గోపవరం : ఆజాదీ కా అమృత్ మహోత్సవాల ముగింపు సందర్భంగా నా భూమి – నా దేశం, నేలతల్లికి నమస్కారం – వీరులకు వందనం అనే కార్యక్రమంలో మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన విశ్రాంత సైనికుడు అక్కిశెట్టి మనోహర్, రాజేశ్వరి దంపతులను సచివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా సన్మానించారు. మనోహర్ 26 ఏళ్ల పాటు దేశ రక్షణ రంగంలో సైనికుడిగా పని చేశారు. సర్పంచ్ లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి మోక్ష, ప్రధానోపాధ్యాయులు హైమావతి, సచివాలయ కన్వీనర్ పుల్లయ్య, గంగనపల్లె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో భారత్‌దే ప్రథమ స్థానం

పోరుమామిళ్ల : స్వాతంత్ర్యం వచ్చే నాటికి ఎంతో వెనుకబడి వున్న భారతదేశం ఇప్పుడు అమెరికా, చైనా, జర్మనీ, జపాన్‌ల సరసన ఉందని.. భవిష్యత్తులో ప్రథమ స్థానంలో ఉంటుందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పోరుమామిళ్లలో మండల కాంప్లెక్స్ ఆవరణలో మండల ఉపాధ్యక్షుడు సీయం బాషా అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డ్వాక్రా మహిళలకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మండల ఉత్తమ సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డిని, సీనియర్ సిటిజన్స్‌గా ఉన్న 10 మంది విశ్రాంత ఉద్యోగులను శాలువలతో సన్మానించారు. మండలంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహంగా నగదు పురస్కారం అందజేశారు. సభలో జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఎంపీపీ తహసిన్, పార్టీ నాయకుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీటీసీ కల్వకూరి రమణ, ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దారు గంగయ్య, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

■ స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ ఆకులవెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. జూనియర్ సివిల్ కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీవిశ్వనాథాచారి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.గాయత్రి జాతీయ జెండాను ఎగురవేశారు. అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ జి.వెంకటేశ్వర్లు, మార్కెట్‌యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తా లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డిలు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బిజివేముల రమణమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. సబ్‌జైలులో సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, ప్రభుత్వాసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ రాంప్రసాద్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

బి.కోడూరు : మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు విద్యాసాగర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ రమణ, జెడ్పీటీసీ ఎస్.దావీదు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రామకృష్ణారెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మేకవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, విద్యాకమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి శ్యామలాదేవి, సర్పంచ్ పెద్దిరెడ్డిరమణమ్మల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీనరసారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ప్రహల్లాదరెడ్డిలు హాజరయ్యారు. ఆటలపోటీల్లో గెలుపొందిన వారికి రిటైర్డ్ జవాన్ ఎస్.వెంకటరెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు యోగానందరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, పిచ్చిరెడ్డి, రామలక్ష్మిరెడ్డి, శేషారెడ్డి, రామసుబ్బారెడ్డి, జయరామిరెడ్డి, తిరుపతిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కలసపాడు : మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రవీంద్రారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బోదనబోయిన నిర్మలదేవి, మాజీ జెడ్పీటీసీ సుదర్శన్, నారాయణయాదవ్, కొత్తకోట సహకార సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు పెద్దిరెడ్డి పురుషోత్తంరెడ్డి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ నాగమురళి, రాజుపాలెం సచివాలయంలో మండల ఉపాధ్యక్షుడు అన్నారెడ్డి విజయభాస్కర్‌రెడ్డిలు జాతీయ జెండా ఎగురవేశారు. స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ మురారి, సర్పంచ్‌లు శివలీల, పుల్లారెడ్డి, యువ నాయకుడు అన్నారెడ్డి వెంకటరామిరెడ్డి, రాంబాబు, షరీఫ్, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ పాల్గొన్నారు.

గోపవరం : తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ధనలక్ష్మి, బద్వేలు రూరల్ పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ అమర్‌నాథ్‌రెడ్డి, రూరల్ ఏఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, ఎంఈఓ చెన్నయ్య, ఈఓపీఆర్‌డీ హసీనా, అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అట్లూరు : స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ కేసీ రాజు, తహసీల్దారు కార్యాలయ ఆవరణలో తహసీల్దారు శ్రీవాణి, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ సుజాతమ్మ, మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో, మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో ఎంఈఓ విలియంరాజు జెండా వందనం చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఓ ఫణిశ్రీ, పాఠశాల వైస్ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి జెండా వందనం చేశారు.

కాశినాయన : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నల్లేరు పోలమ్మ, జెడ్పీటీసీ డి.సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎన్.విశ్వనాథరెడ్డి, ఎంపీడీఓ మైథిలి, ఎంఈఓ నిర్మల జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రామచంద్రుడు, నరసాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కొండిశెట్టి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రశాంతి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ హరిప్రసాద్ జెండా వందనం చేశారు. గొంటువారిపల్లె ప్రాథమికోన్నత విద్యార్థులకు యూపీఎల్ కంపెనీ వారు ఉచితంగా నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. పిట్టిగుంట ఎంపీపీ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని పురవీధుల మీదుగా ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్యఆచారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పోరుమామిళ్ల : ఉత్తమ సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



బద్వేలు అర్బన్ : మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బి.కోడూరు : ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రజాప్రతినిధులు



కలసపాడు : రాజుపాలెంలో జెండాకు వందనం చేస్తున్న మండల ఉపాధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి



అట్లూరు : ఆకట్టుకున్న కస్తూర్బా పాఠశాల విద్యార్థినుల ప్రదర్శన



కాశినాయన : నరసాపురంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ